# గణపయ్యా.. సెలవికా


ఎల్లారెడ్డిపేటలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు


కోనరావుపేట: వట్టిమల్ల వేడుకల్లో ఎస్సై, ఏఎస్సై


కోనరావుపేట: కొలనూర్‌లో విద్యార్థుల ప్రదర్శనలు


వేములవాడఅర్బన్: సంకెపల్లి గణపతి నిమజ్జనం

**వేములవాడరూరల్/బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/వేములవాడఅర్బన్:** వేములవాడ నియోజకవర్గంతో పాటు సిరిసిల్లోని పలు ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి గ్రామాల్లో డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా యువకులు నృత్యాలు చేస్తూ ప్రత్యేక వాహనంలో తరలించారు. గ్రామ శివారులోని వాగులు, కుంటల్లో వినాయకులను నిమజ్జనం చేశారు. రుద్రంగిలోని పలు మండపాల వద్ద డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మానాలలోని నంది కమాన్ ఆవరణలోని వినాయక మండపం వద్ద రుద్రంగి వైస్ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య ప్రత్యేక పూజలు చేశారు.బోయినపల్లి మండలం తడగొండ గణేశ్ యూత్ వారు ఏర్పాటు చేసిన మట్టి గణపతి మండపంలో మహా నైవేద్యం సమర్పించారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల వేడుకల్లో ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్లతిమ్మాపూర్ జక్కుల చెరువు, స్థానిక గిద్దె చెరువుల్లో నిమజ్జనం చేశారు. సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.


రుద్రంగిలో ఆది శ్రీనివాస్


బోయినపల్లి: శాతవాహన యువజనసంఘం గణపతి శోభాయాత్ర

## క్లుప్తంగా

### రైతుల సౌలభ్యం కోసం సీఎస్‌సీ ఏర్పాటు


సెంటర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్

**ఇల్లంతకుంట:** రైతుల సౌలభ్యం కోసమే ప్రభుత్వం సీఎస్‌సీ ఆన్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో బుధవారం సీఎస్‌సీని ప్రారంభించారు. ఎంపీపీ వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గొడుగు తిరుపతి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, అనంతగిరి సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి, మేనేజర్ ప్రవీణ్, సీఈవో రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోచమ్మ ఆలయానికి విరాళం

**కోనరావుపేట:** మండలంలోని మల్కపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి బుట్టం మల్లయ్య రూ.10016, గోపు శ్రీనివాస్ రూ.2016, ఇప్ప దేవరాజు, పయ్యావుల నారాయణ రూ.వెయ్యి చొప్పున బుధవారం విరాళం అందజేశారు.

### ఎంపీపీ జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు, యువకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో బాణసంచా కాల్చి, సంబరాలు చేశారు. ఎంపీపీకి ఘజమాల వేసి సన్మానించారు.

### రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వాలి

**ముస్తాబాద్:** రైతులకు 24 గంటల విద్యుత్ నిరంతరం ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాల్‌రెడ్డి బుధవారం మాట్లాడుతూ ప్రస్తుతం త్రీఫేస్ విద్యుత్ 10 గంటలు కూడా సరిగా రావడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24నాలుగు గంటల విద్యుత్ ఇస్తామని ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

### గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యం


సన్మానిస్తున్న మోహన్‌కుమార్

**ఎల్లారెడ్డిపేట:** గీతకార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాచర్లబొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్ అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం కార్యవర్గ సభ్యులను బుధవారం ఆయన సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు లింగాల నర్సయ్య, ఉపాధ్యక్షుడు బొల్గం రాధాకృష్ణ, సభ్యులు వీరాగౌడ్, సుభాష్, గోవర్ధన్, నారాయణ, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

### ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

**బోయినపల్లి:** ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు రాయితీలు కల్పిస్తోందని ఏఈవోలు శ్రీదేవి, రజిత, మధుకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనంతపల్లి, విలాసాగర్, స్తంభంపల్లి గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నాలుగేళ్ల వరకు రాయితీ ఇస్తారని, రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలని సూచించారు.

### గోపా పట్టణాధ్యక్షుడిగా నాగుల శ్రీనివాస్‌గౌడ్

**సిరిసిల్లఅర్బన్:** సిరిసిల్ల పట్టణ గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్‌గౌడ్ తెలిపారు. పట్టణాధ్యక్షుడిగా నాగుల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి బుర్ర నాగరాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా బాలసాని నాగరాజుగౌడ్, పృథ్వీధర్‌గౌడ్ను ఎన్నుకున్నట్లు తెలిపారు. గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని సత్యనారాయణ, ఎన్నికల పరిశీలకులు తీగల మల్లికార్జున్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గోపా బాధ్యులు ఉన్నారు.

### వేములవాడలో భారీ వర్షం

**వేములవాడ:** ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపించగా జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో వినాయక మండపాల నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. గంటసేపు వర్షం కురిసి మళ్లీ గెరువు ఇవ్వడంతో నిర్వాహకులు సంబరాల మధ్య వినాకుల ఊరేగింపు నిర్వహించారు.

# ఆచార్య లక్ష్మణ్ బాపూజీకి నివాళి


ఎల్లారెడ్డిపేటలో..


వేములవాడ: నివాళి అర్పిస్తున్న పద్మశాలీలు


సర్దాపూర్ పోలీస్ బెటాలియన్‌లో..

**వేములవాడ:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని చెక్కపల్లి రోడ్ పెద్దమ్మ జంక్షన్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
**కోనరావుపేట:** మండలంలని నిజామాబాద్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
**ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి నిర్వహించారు.
**సిరిసిల్లఅర్బన్:** సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని పోలీస్ బెటాలియన్‌లో బాపూజీ జయంతి నిర్వహించారు.
**ముస్తాబాద్:** మండల కేంద్రంలో బాపూజీ జయంతి నిర్వహించారు.
**తంగళ్లపల్లి:** మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆవరణలో బాపూజీ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

**మండల పరిషత్ కార్యాలయంలో..**

**చందుర్తి:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని వైస్ ఎంపీపీ మందాల అబ్రహాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైస్‌ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడని, అతని సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ ప్రదీప్‌కుమార్, ఏపీఓ రాజయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే తుది ఓటరు జాబితా


మాట్లాడుతున్న ఆర్డీవో మధుసూదన్

**వేములవాడఅర్బన్:** వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకులతో వేములవాడ ఆర్డీవో మధుసూదన్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం 2023లో భాగంగా నమోదైన ఫామ్ 6, 7, 8 వివరాలు తెలిపారు. కొత్తగా నమోదైన ఓటర్లు, తొలగించిన ఓటర్ల గురించి వివరించారు. తుది ఓటరు జాబితా అక్టోబర్ 4న ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ తహసీల్దార్ మహేశ్ కుమార్, రాజకీయ నాయకులు పొలాస నరేందర్, నిత్యానందరావు, మైలారం రాము, నరేశ్, జింక ఎల్లయ్య, జింక మల్లేశం, రామస్వామిగౌడ్ ఉన్నారు.

# ‘రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోంది’


మాట్లాడుతున్న అజ్మతుల్లా హుస్సేన్

**సిరిసిల్లటౌన్:** తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ అజ్మతుల్లా హుస్సేన్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లను ఆయన సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ సభలో ప్రత్యేక రాష్ట్రం ఇస్తామన్న సోనియాగాంధీ మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు. సీఎంగా ప్రజలు కేసీఆర్‌ను కూర్చోబెడితే ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే.. కర్ణాటక తరహాలో సంక్షేమ పాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి చీటి ఉమేశ్‌రావు, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో అన్నదానం


సిరిసిల్లలో అన్నదానం


బీఆర్‌ఎస్ నేతలకు సన్మానం

**సిరిసిల్ల:** పట్టణంలోని సుభాష్‌నగర్ శ్రీవినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. మండపం వద్ద అన్న ప్రసాదం పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్‌ను నిర్వాహకులు సామల సుప్రియ, శ్రీనివాస్, దివ్య, లలిత, వలస బ్రదర్స్ వెలిశెట్టి సాగర్ సన్మానించారు.

**చతుర్భుజ యూత్ ఆధ్వర్యంలో..**

**సిరిసిల్ల:** పట్టణంలోని గోపాల్‌నగర్ (నెహ్రూనగర్) చతుర్భుజ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గణేశ్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్‌యాదవ్ వినాయకుడిని దర్శించుకున్నారు. మండల నిర్వాహకులు ఆయనను సత్కరించారు.

## వెంకట్రావుపల్లి జీపీ భవనం కూల్చివేత



**బోయినపల్లి:** మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థలోకి చేరుకోవడంతో బుధవారం కూల్చేశారు. నలభై ఏళ్ల క్రితం నిర్మించిన భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉండేది. ప్రస్తుతం అద్దె భవనంలో గ్రామపంచాయతీ నిర్వహిస్తున్నారు. నూతన జీపీ భవన నిర్మాణానికి సుమారు రూ. 20 లక్షలు మంజూరయ్యాయి.

# కుంకుమపూజలు.. అన్నదానాలు


అన్నదానంలో చైర్‌పర్సన్ జిందం కళ


పూజల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

**సిరిసిల్లటౌన్:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తి భావంతో పాటు సేవా తత్వం వెల్లివిరిసింది. పట్టణంలోని 3, 13వ వార్డులో సిద్ధి వినాయక ఫ్రెండ్స్, నవ యువమిత్ర మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు.
**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల చివరిరోజు బుధవారం కుంకుమపూజలు, అన్నదానాలు నిర్వహించారు. రాచర్లగొల్లపల్లిలో రాచర్ల రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో పుష్పార్చన, బిల్వార్చన, మహానివేదన, కుంకుమపూజలు నిర్వహించారు.

**వినాయకుల వద్ద ఆది పూజలు**

**కోనరావుపేట:** మండలకేంద్రంలోని ఆర్ఆర్ యూత్, ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల వద్ద డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల శాఖ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, ప్రభాకర్, శంకర్, ప్రదీప్, వినయ్ ఉన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కు అందిస్తున్న కౌన్సిలర్ రవి

**సిరిసిల్లటౌన్:** కల్యాణలక్ష్మి పథకం చెక్కులను 25వ వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వార్డుకు చెందిన ఎలగం మానస, ద్యావనపల్లి సాగరిక, నేహా సుల్తానాకు చెక్కులు అందించారు. వార్డు ప్రముఖులు భారత్ దత్తాద్రి, బత్తుల రాజేశం, శ్రావన్, లవన్ పాల్గొన్నారు.

**చెక్కుల పంపిణీ ఎన్నడు?**


**తంగళ్లపల్లి:** మండలంలోని పలు గ్రామాలకు చెందిన 45 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మంజూరు చేసింది. దానికి అనుగుణంగా 45 చెక్కులు ఇప్పటికే మండలానికి చేరుకున్నాయి. కానీ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయ లోపంతో చెక్కుల పంపిణీ జరగడం లేదు. దీంతో లబ్ధిదారులు చెక్కుల పంపిణీ కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న బలగం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ బలగం పెరుగుతోందని పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. అనంతరం బుధవారం ఆపన్న హస్తం కాంగ్రెస్ నేస్తం, ఎస్టీ, ఎస్సీ డిక్లరేషన్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జోగుల మంజుల, కార్యదర్శి దార్ల సుమలత, నాయకులు గంగాధరి దేవనందం, పిట్ల ముత్యం, లెంకల లక్ష్మన్, చంద్రమౌళి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

**ఇల్లంతకుంట:** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఇల్లంతకుంట సహకార సంఘం సర్వసభ్య సమావేశం పీఏసీఎస్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన బుధవారం జరగగా ఎంపీపీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు విత్తనాలు, కాంప్లెక్స్, యూరియా ఎరువులు ఇస్తున్నామని తెలిపారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గొడుగు తిరుపతి, మేనేజర్ ప్రవీణ్, సీఈఓ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏకదంతునికి మహా నైవేద్యం


హనుమాన్ దేవాలయంలో 365 రకాల ప్రసాదాలు

**సిరిసిల్లటౌన్:** నవరాత్రి ఉత్సవాల్లో చివరిరోజున వినాయకునికి మహా నైవేద్యాలు సమర్పించారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో 1016, పెద్ద బజార్‌లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో 365 రకాల పిండి వంటలను ఏకదంతునికి సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటుకం సత్తయ్య, మహిళా అధ్యక్షురాలు ఎల్లంకి వాణి, వర్తక సంఘం అధ్యక్షుడు పుల్లూరి వేణు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూకు ఆహ్వానం

**తంగళ్లపల్లి:** మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో హవర్లీ బేస్డ్ పార్ట్ టైమ్ అధ్యాపకుల కోసం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.రజని ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, జువాలజీ, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, కామర్స్ సబ్జెక్టులకు 30న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత పీజీ సబ్జెక్ట్‌లో 55శాతం ఉత్తీర్ణత కలిగి నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత గల మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవ పత్రాలతో ఉదయం 11 గంటలకు కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు.

## విద్యార్థినికి ఆర్థికసాయం

**ముస్తాబాద్:** ముస్తాబాద్‌కు చెందిన శిరీష కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా.. చిన్నారి ఆపరేషన్‌కు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని వెంకటేశ్వర్‌రావు బుధవారం రూ.5వేలు అందించారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి


శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న నాయకులు

**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల తిమ్మాపూర్‌లో కరికె బాబు ఆత్మహత్యకు పాల్పడగా అతడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేశ్‌రావు డిమాండ్ చేశారు. తిమ్మాపూర్‌లో బాబు కుటుంబంతో పాటు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త దండు శ్రీనివాస్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్‌కు ఆర్థికసాయం అందించారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మహమ్మద్ రఫీ, వంగ గిరిధర్‌రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.